42)సామంతం/కాపి

ప|| ఇద్దరి కిద్దరే సరి యీడుకు జోడుకు దగు । గద్దరికన్నుల జూడ గలిగెగా మనకు ॥

చ|| పంతపు చెలిచన్నుల పసిడి కాంతులకు । కాంతుని పీతాంబరపు కాంతులు సరి ।
దొంతల చెలినీలపుతురుము కాంతులకు । వంతుల మేనినీలవర్ణము సరి ॥

చ|| జలజాక్షి వెలలేని జఘనచక్రమునకు । చలమరివల కేలిచక్రము సరి ।
కులికేటి యీయింతి కుత్తిక శంఖమునకు । చలివాయ రమణుని శంఖము సరి ॥

చ|| కమలాక్షి శ్రీవేంకటపతి గూడుటకు । రమణుడంటిన సమరతులు సరి ।
తమితోడి నిద్దరికి తారుకాణలైనట్టి । సముకపు మోహాముల సంతసములు సరి ॥